17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,6 జనవరి 2024

సమర్థవంతమైన నాయకుడు సూర్య ప్రకాష్

- మాజీ మంత్రి మాల్లాడి కృష్ణారావు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : పుదుచ్చేరి మాజీ మంత్రి, ప్రస్తుత పుదుచ్చేరి, ఢిల్లీ ఇంచార్జ్ మల్లాడి కృష్ణారావు శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ ఆఫీసులో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి సూర్య ప్రకాష్‌ని అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార, అగ్నికుల క్షత్రియులు అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో సూర్య ప్రకాష్‌ని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ది ఆయనది ఒకే విధానం అని, స్వర్గీయ వైఎస్ఆర్‌కి వారు చాలా ముఖ్యులుగా వ్యవహరించేవాళ్ళని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో సూర్య ప్రకాష్‌ని తన సొంత కొడుకుగా భావించి, నియోజకవర్గంలో ఆయనకు మద్దతుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి సూర్య ప్రకాష్ గెలుపుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సూర్య ప్రకాష్‌కి మరియు రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు మండల నాయకులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం..

- జిల్లాలో ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హత గల 2,705 మంది లబ్దిదారులకు వివిధ పథకాల ప్రయోజనంగా రూ.411. 74 లక్షలు జమ

- కలెక్టరు కే.మాధవీలత -ఎంపి మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో ద్వైవార్షిక మంజూరు కింద ఏడు పథకలలో అర్హత కలిగి మిగిలిన ఉన్న 2705 మంది లబ్దిదారులుకు వివిధ పథకాల ద్వారా రూ .411.74 లక్షల మేర ప్రయోజనం నేడు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా పర్చువల్ ద్వారా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసారు. స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపి మార్గని భరత్ రామ్, , డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు చందన నాగేశ్వర్, మెడపాటి షర్మిలా రెడ్డి, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా కే. మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ద్వైవార్షిక మంజూరు కింద అర్హత ఉన్న 2,705 మంది లబ్దిదారులను గుర్తించి వివిధ శాఖల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు చెందిన రూ.4.12 కోట్లను లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

జల్లేడ పట్టి అర్హత ఉన్నా ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయి లో వెళ్లి నప్పుడు ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోంది. జిల్లాలో అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందని వారిని గుర్తించి మరో అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పథకాల ప్రయోజనాన్ని లబ్దిదారులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సోషల్ ఆడిట్ కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో లబ్దిదారుల జాబితాలు ప్రదర్శించి పారదర్శకతతో లబ్దిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నేరుగా వారి ఇళ్లకే అందింస్తున్నామన్నారు. జల్లేడ పట్టి అర్హత ఉన్నా ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయి లో వెళ్లి నప్పుడు ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోందన్నారు.

ఎంపి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, అర్హత ఉన్న ఏ ఒక్క లబ్దిదారుడు ఆ పథకం అమలు కాలేదని ఫిర్యాదు చేయడానికి వీలు లేనివిధంగా ద్వై వార్షిక మంజూరులో భాగంగా పథకాల ప్రయోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నేడు వైయస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 5 వ విడత ద్వైవార్షిక కార్యక్రమం కింద లబ్ధిదారులకు ఆర్థిక ప్రయోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకు అతీతంగా నూటికి నూరుశాతం అర్హులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎంపి తెలిపారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించాలన్నదే జగనన్న ప్రభుత్వం ఏకైక లక్ష్యం అన్నారు. రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ, అర్హులై ఉండి ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందని వారిని గుర్తించి వారికి కూడా నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ద్వైవార్షిక నగదు మంజూరు చేస్తూ వారి ఖాతాలకు జమ చేస్తున్నారని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా

కాకినాడ, మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పనకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..అస్యూర్డ్ మినిమం ఫెసిలిటీ (ఏఏంఫ్) సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంప్ వంటి సదుపాయాల కల్పనపై రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, విద్యా శాఖ, ఇంటర్మీడియట్, కళాశాల విద్య, ఐసీడీఎస్, పశుసంవర్ధక, మత్స్య, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి కనీస సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. శాఖలవారీగా వివరాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సమావేశంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీ.హెచ్. నాగనరసింహారావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే.సీతారామరావు, ఇంటర్మీడియట్ ఆర్ఐవో ఎన్.ఎస్.వీ.ఎల్. నరసింహ, జిల్లా విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జీ.నాగమణి, పీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపాణ్యం, పశుసంవర్ధకశాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, మత్స్యశాఖ జేడీ పీ.వీ.సత్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు

- ఎంపీపీ గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, మేజర్న్యూస్ : జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టినఆరోగ్య సురక్ష ద్వారా పేదలు మెరుగైన వైద్య సేవలు పొందవచ్చని ఎంపీపీ గోము వెంకట లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో గ్రామ సచివాలయం2 పరిధిలో స్థానిక ఎంపీపీ స్కూల్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన రెండవ విడత ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరకార్యక్రమాన్ని ఎంపీపీరిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎంపీడీవో ఎంవిజయ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించి న కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ జి జనార్ధన్ పరిశీలకులుగా వచ్చారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించే తీరు, ప్రత్యేక వైద్యులు సేవలు, గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జడ్పిటిసి జ్యోతి కుమార్, వెంకటేశ్వరరాజు, కనిగిరి వీరబాబు, మరి చర్ల వరలక్ష్మి వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలు ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నారు. స్థానిక వైద్యాధికారి నాగార్జున మాట్లాడుతూ వైద్యం ఎలా తీసుకోవాలి, పీహెచ్సీలో వైద్యం ఎలా అందుతుంది, మెరుగైన వైద్యం కోసం సి హెచ్ సికి, ఏరియా ఆసుపత్రికి, జిల్లా ఆస్పత్రికి తరలించడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడానికిఆరోగ్యశ్రీ కార్డు, బ్యాంక్ అకౌంట్ తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. సౌకర్యాలు సక్రమంగా అందకపోతే స్వగ్రామంలో పిహెచ్సి వైద్యులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సుష్మ, ప్రత్యేక వైద్య నిపుణులు అనిల్, జీవన్, సిహెచ్ ప్రసాద్, మెడికల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, ప్రసాద్, వెల్ఫేర్ సుధీర్,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, వార్డ్ మెంబర్లు అప్పాని సత్యనారాయణ, దేవర దేవి, బొర్రా వెంకటరమణ ఉన్నారు.

వెనుకబడిన వర్గాలకు ఏమి చేశారని, సాధికారిత యాత్ర- సిపిఎం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన వైసిపి ఇప్పుడు సామాజిక సాధికారిత యాత్ర పేరుతో తిరగడం విడ్డూరంగా ఉందని, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అన్నారు. శుక్రవారం యాసలపు సూర్యారావు భవనంలో ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసిపి సామాజిక సాధికారిత యాత్ర పేరుతో రావడం విడ్డూరంగా ఉందని, అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్లు, సమ్మె చేస్తున్నవారు వెనుకబడిన వర్గాలకు చెందినవారు కాదా అని ఆయన ప్రశ్నించారు. పెద్దాపురం పట్టణానికి వస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కనీసం ఈసారైనా పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా మార్చి 100 పడకలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిరపురపు శ్రీనివాస్, దారపురెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం కింద

జిల్లాలో 11,522 మందికి రూ. 5.79 కోట్ల లబ్ధి

- కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆగస్టు-డిసెంబర్ నెలలకు సంబంధించి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలో 11,522మందికి రూ. 5.79 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తాడేపల్లి ఆయన క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి.. గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా.. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పథకాల లబ్ధిదారులు, విద్యార్థులకు మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో పథకాలు అందించడం జరుగుతోందన్నారు. అర్హత ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి చేకూరకుండా ఉంటే వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. ఈ కార్యక్రమం సంవత్సరానికి రెండుసార్లు జూన్- జూలై, డిసెంబర్-జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏడాది నిర్వహిస్తుందన్నారు. వీటితోపాటు కాకినాడ జిల్లాకు సంబంధించి 4,440 మంది లబ్ధిదారులకు బియ్యం కార్డులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా ఈ సందర్భంగా లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, బీసీ కార్పొరేషన్ ఈడి బీ.శ్రీనివాసరావు, మత్స్య శాఖ జేడీ పీ.వీ.సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

మున్సిపల్ వర్కర్స్ సమ్మెకు ముత్తా శశిధర్ సంఘీభావం

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ వర్కర్స్ చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం కాకినాడ సిటిలో మునిసిపల్ వర్కర్స్ చేయుచున్న సమ్మే ఆందోళనా కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ వారిని కలిసారు.ఈ సందర్భంగ ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈ అయిదు సంవత్సరాల కాలంలో ఈ వై.సి.పి ప్రభుత్వం మా ఇంటిపన్ను ఎంత పెంచిందీ, వీరి జీతాలు ఎంతపెంచింది అని అంటూ ఇంటిపన్నుని ఆస్థి విలువతో లెక్కకడుతూ దారుణంగా పెంచేసారే ఆతరువాతనుండీ ప్రతి సంవత్సరం 5 శాతం పెంచాలని నిర్ణయం తీసుకున్నారే మరి దీనికి అనుగుణంగా వీరి జీతాలు ఎందుకు పెంచరో తెలియచేయాలని డిమాండ్ చేసారు. కాకినాడ మునిసిపాలిటీని కార్పోరేషన్ స్థాయికి పెంచి పరిధిని పెంచి వెయ్యిమందితో పనిపూర్తి చేయించాలని చూడటమేంటని నిలదీసారు. ఈ వెయ్యిమందిలో అన్ని సామాజికవర్గ కులాల వాళ్ళూ శుభ్రం చేసే పనిచేస్తున్నారనీ నిన్నా మొన్నా జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ప్రెస్స్ మీట్లు పెట్టి లేని గొప్పలు చెప్పుకుంటున్నారనీ, మా నాయకుడు మూడురోజులు ఏంచెసారనీ అంటున్నారు, మీ నాయకుడు గంటసేపు ఏమీ చూడలేడు, వినలేడు కానీ మా నాయకుడు ప్రతినిమిషం ప్రజల కష్టాలు వినడానికి వచ్చాడనీ తదనుగుణంగానే కాకినాడ సిటిలో చాలా మందితో కలిసి విషయాలను తెలుసుకున్నారనీ, ప్రతి ఊరిలో చాలామందిని కలుసుకుని విషయాలను తెలుసుకుంటున్నారనీ, మీనాయకుడు బటన్లు నొక్కడానికి బయటకి వస్తున్నాడని, పరదాల చాటున వచ్చి వెళ్ళారు కానీ సమ్మే చేస్తున్న మునిసిపల్ కార్మికులని కానీ, అంగన్వాడీలను కానీ, కాంట్రాక్ట్ లేబరు సమ్మెలు ఇవేవీ చూడలేదు లేదా ఆయనకు కనపడవన్నారు. చేసిన శంఖుస్థాపనలన్నీ పూర్తిచేసాం అని చెపుతున్నారు కదా ఎం.ఎల్.ఏ మరి దివంగత రాజశేఖర్ రెడ్డి శంఖుస్థాపన చేసిన కుంభాభిషేకం అభివృద్ధి పనులు ఏమైందీ అని అది కబ్జాకు గురవ్వలేదా అని ప్రశిస్తున్నా అన్నారు. మరి అదే రాజశేఖర్ రెడ్డి, ముత్తా గోపాలక్రిష్ణతో కలిసి శంఖుస్థాపన చేసిన వీళ్ళందరికీ ఇళ్ళ కట్టి ఇస్తానన్న రెల్లి కోలనీ దాని సంగతి ఏంటని ప్రశ్నించారు. పూర్తిచేసిన వాటికి అభినందనలు అనీ, పూర్తిచేయనివాటి గురించి చెప్పండన్నారు. అన్నీ ప్రజలు చూస్తున్నారనీ, ఆరునెలల క్రితం చెప్పడం జరిగిందనీ వచ్చే ఎన్నికలలో గ్లాసు గుర్తు పోటీ చేసి ఫ్యాను గుర్తు ఓడిపోతుందని, సమయం ఆసన్నమయ్యిందన్నారు. మాపార్టీలో ట్రాన్స్ఫర్లు ఉండవనీ ఇక్కడి వాళ్ళే గ్లాసు గుర్తుపై పోటీ చేస్తారనీ, పార్టీ ఎవరిని ఆదేశిస్తే వాళ్ళే పోటీ చేస్తారన్నారు. గదుల్లో కాకుండ ఈ కార్మికుల సమక్షంలో మాట్లాడుతున్నాం సరిగ్గా 60 రోజులలో ఇదే ప్రజలు తమ సమాధానం మీకు చూపెట్టబోతున్నారన్నారు.

15వ డివిజన్‌లో జనసేన 'నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ గారి ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట కార్యక్రమం 15వ డివిజన్ ఏటిమొగ కొండబాబు కోలనీ దగ్గర రచ్చా ధనలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది.జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ నాలుగున్నర ఏండ్లు దోచుకో దాచుకో కార్యక్రమాలు చాపకింద నీరులా ఈ వై.సి.పి నాయకులు చేసుకుంటూ ప్రజలను దోచేసుకున్నారనీ, ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడటంతో సాధికార యాత్రలు, ఆడుదాం ఆంధ్రా లాంటి రకరకాల మాయలు చేస్తూ సరికొత్త నాటకాలకి తెరలేపుతున్నారన్నారు. ఈ ముఖ్యమంత్రి చేసిన అవినీతికి ఫలితం ప్రజలు తమ రక్తాన్ని చెమటగా మార్చి రకరకాల పన్నులు కడుతూ గగ్గోలు పెడుతున్నారన్నారు. రకరకాల పథకాల పేర్లతో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల కోట్లు మేసేసారని వింటున్నామనీ, మరి విననివి ఇంకెన్నో అన్నారు. కార్యక్రమంలో బుజ్జమ్మ, ఈశ్వరి, నాగమణి, అనసూయ, అజ్జమ్మ, శాంతి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జనవరి 7వ తారీఖున రాజమండ్రి సూర్య గార్డెన్స్‌లో ప్రజా హక్కుల కోసం సదస్సు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరుణ కుమారి

పెరవలి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి వర్యులు జెడి శీలం నేత్రుత్వం లో, రాజ్యాంగ స్ఫూర్తి ని, విలువలను నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలన విధానాన్ని ఖండిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ క్రిస్టియన్ వర్గాలపై బీజేపీ అవలంబిస్తున్న ధానాలకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం ను నిలదిస్తూ రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాహక్కులరక్షణ కోసం సమాలోచన సదస్సులను రాష్ట్రమాంతట నిర్వహిస్తున్నారు.

దానిలో భాగంగా తూర్పుగోదావరిజిల్లాలో జనవరి 7వ తారీకున ఉదయం 10.30ల నుండి జిల్లాఅధ్యక్షురాలు శ్రీమతిఅరిగెల అరుణకుమారి ఆధ్వర్యంలో రాజమండ్రి లో సూర్య గార్డెన్స్, జె ఎన్ రోడ్డు వద్ద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తు న్నామని ఈ సమావేశానికి అందరూ విచ్చేసి సదస్సును జయప్రదం చేయవలసిందిగా తూర్పుగోదావరి జిల్లా ప్రజా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి తెలియజేశారు.

జనవరి 5వ తేదీ శుక్రవారం మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ. ఈ కార్యక్రమం లో సి డబ్ల్యూ సి సభ్యులు కొప్పుల రాజు , వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు హర్ష కుమార్ , కొరివి వినయ్ కుమార్ , స్టేట్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ లామ్ తాంతీయ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పాల్గొంటారు అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మేధావులు ఎస్సీ ఎస్టీ బీసీ క్రిస్టియన్, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొని వారి యొక్క అభిప్రాయాలను, ఆలోచనలను, పంచుకోవలసినదిగా కోరారు.

సారా అమ్మకాలపై సెబ్ పోలీసుల దాడులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ కె.వి.స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దాపురం సెబ్ స్టేషన్ పరిధిలో గల పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి గ్రామంలో సారా స్థావరాలపై సెబ్ సిబ్బంది దాడులు చేసి, 20 లీ. నాటు సారా స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని సెబ్ సిఐ కె.వి.స్వామి తెలిపారు.

జగ్గంపేట మండలం, గుర్రంపాలెం గ్రామం నందు పలు కేసులలో ఉండి, తప్పించుకుని తిరుగుతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు.

పెద్దాపురం సెబ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో నిందితులను స్థానిక తహశీల్దార్ ఎదుట 19మందిని బైండోవర్ చేయడం జరిగిందని, సిఐ తెలిపారు. అంతేగాకుండా ఎవరైనా నాటు సారా అమ్మినా, తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడులలో ఎస్సై వై.నాగేంద్రకృష్ణ, సెబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

3వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది.

ఈ సమ్మెకు పట్టణ సిపిఐ నాయకులు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు సమ్మెను ఆపేది లేదన్నారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణతో పాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.

కాలువలోకి ఒరిగిన స్కూలు బస్సు స్కూలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : విద్యార్థులను తరలిస్తున్న బస్సు డ్రైనేజీ కాలల్లో పడింది. శుక్రవారం సామర్లకోట పట్టణ పరిధి కోలవారి వీధిలో సామర్లకోట నుండి పెద్దాపురం విద్యార్థులను తరలిస్తున్న ఒక ప్రైవేట్ పాఠశాల చెందిన బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజి కాలువ లో పడిపోయింది. ఈ ఘటనలో విద్యార్థులు సురక్షితంగా బయట పడ్డారు. ఇటీవల పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల కు చెందిన వాహనాల డ్రైవర్లు బస్సులను అత్యధిక వేగంగా నడుపుతూ పలు ప్రమాదాలకు కారణం అవుతున్నారని అధికారులు ప్రైవేటు యాజమాన్య బస్సులపై తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఉచిత హామీలు చూసి మోసపోవద్దు

– హౌసింగ్ చైర్మన్ దొరబాబు

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న కారణంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత హామీలు పేరుతో మళ్ళీ జనాలను మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు విమర్శించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వృద్ధాప్య వితంతు వికలాంగు పెన్షన్లు మూడు వేలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కారణంగా పంపిణీ కార్యక్రమాన్ని సామర్లకోట మండల పరిషత్ అధ్యక్షులు బొబ్బరాడా సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విమర్శించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నాలుగున్నర ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఇచ్చిన హామీలు కంటే ఇంకా ఎక్కువగా సంక్షేమ పథకాలు ఇచ్చి చూపించ ఘనత ముఖ్యమంత్రి జగన్కు దక్కుతుందని అన్నారు. ప్రజా సంక్షేపాన్ని దృష్టిలో పెట్టుకుని ఏ ఒక్క రాజకీయ నాయకుడు రికమండేషన్ లేకుండానే ప్రభుత్వ పథకాలు మీ ఇంటికి చేర్చిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. అటువంటి జగన్ ముఖ్యమంత్రి కావడానికి రాష్ట్రంలో ప్రజలందరూ ఎన్నికల్లో ఓటు వేసి తిరిగి జగన్

గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తప్ప మరొకటి లేదన్నారు రాష్ట్రంలో రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ళు నిర్మించి ఇచ్చారని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యశ్రీని 25 లక్షలు వరకు పెంచారని అన్నారు. ప్రతి ఒక్కరు సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని జగనన్న ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారని అన్నారు మన రాష్ట్రంలో 32 లక్షలు పింఛన్లు జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 65 లక్షలకు పెంచాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నారు మండలంలో 12 వేల 40 మందికి మందికి 3000 చొప్పున ప్రతినెల మూడు కోట్ల 56 లక్షల 74000 అందిస్తుందని తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఎంపీపీ సత్తిబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్ళీ మోసపూరిత వాగ్దానాలతో ఉచితాలు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వస్తున్నారని వాటిని నమ్మొద్దని అన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు వరకు ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆయన ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు రాబోయే ఎన్నికల్లో దొరబాబును గెలిపించుకుని మరింత అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడే విధంగా దొరబాబుని దీవించాలని కోరారు. అనంతరం మండలంలోని 12 వేల 40 మందికి 3000కు పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి శ్రీ లలిత వైఎస్ఆర్ సీపీ నాయకులు తలారి దొరబాబు ఎలిసెట్టి నరేష్ తాటికొండ అచ్చిరాజు కుప్పిరెడ్డి రాధాకృష్ణ ఉండూరు సొసైటీ చైర్మన్ ఎన్ కొండలరావు ఎలిసెట్టి భీమన్న దొర ఈవోపీఆర్డి హరికృష్ణ రెడ్డి మండలంలోని ఆయా గ్రామానికి చెందిన సర్పంచులు గ్రామ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్నషిప్ ద్వారా విద్యార్థులకు కెరీర్ అన్వేషణ, కొత్త నైపుణ్య అభివృద్ధికి అవకాశాలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అకాడమిక్ విద్యతో పాటు ఇంటర్నషిప్ ద్వారా విద్యార్థులకు కెరీర్ అన్వేషణ, కొత్త నైపుణ్య అభివృద్ధికి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్తో ఇంటర్నషిప్ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డి ఆర్వో జి. నరసింహులు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న 48 డిగ్రీ కళాశాలల విద్యార్థులు కు అకడమిక్ భోధనతో కూడిన ఇంటర్నషిప్ తరగతులు నిర్వహించాలని అన్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు ఈ ఆరు నెలలు ఇంటర్నషిప్ పై ఆసక్తి వున్నా విద్యార్థుందరి జాబితాను వికాస సంస్థకు అందించాలన్నారు. అలాగే బయట ప్రాంతాలలో ఇంటర్నషిప్ చేయదాల్చిన విద్యార్థులుకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ తో పాటు ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. 90 శాతం హాజరు వున్నవారికి ఇంటర్నషిప్ ధ్రువపాత్రాలు అందించనున్నారు. నన్నయ్య యూనివర్సిటీ ప్రొఫెసర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తి చూపుతున్న రంగంలో ఇంటర్నషిప్ పొందాలన్నారు. ప్రతి కళాశాలలో 20 మంది విద్యార్థుల కు ఒక మెంటర్ను నియమించనున్నట్టు తెలిపారు. వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చరావు మాట్లాడుతూ ఇంటర్నషిప్ విధి విధానాలును ప్రిన్సిపాల్స్ కి వివరించారు. ఈ సమావేశం లో జిల్లా పరిశ్రమల అధికారి బి.వేంకటేశ్వర రావు, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చరావు, జిల్లా మేనేజర్ యస్ వై బాబు, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

సామర్లకోట,మేజర్ న్యూస్ : హుస్సేన్పురం గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార విభాగం వారి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని పరమపవిత్రమైన అక్షింతల కార్యక్రమాన్ని హుస్సేన్ పురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో శుక్రవారం హుస్సేన్ పురం గ్రామ ప్రజలు అత్యంత వైభవముగా పండగ వాతావరణం లో గ్రామ ప్రజలకు ఇంటికి వెళ్లి అక్షింతలను అందించడం జరిగినది. ఈ కార్యక్రమము ఇంత వైభముగా జరగడానికి సహకరించిన అమలకంట చంటి బాబు సామర్లకోట ప్రఖండ మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

ఫ్యామిలీ ప్లానింగ్ పాటించకపోతే రక్తహీనత

– మెడికల్ డైరెక్టర్ జనార్ధన్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఫ్యామిలీ ప్లానింగ్ వైద్యుల సలహా మేరకు పాటించకపోతే రక్తహీనత వచ్చి మాతా శిశు మరణాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని మంగళగిరి వైద్యఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ జి జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో ఆరోగ్య సురక్ష రెండో విడత ప్రారంభోత్సవ కార్యక్రమంలో దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులకు వైద్యులు అందించే తీరు, వైద్యం పట్ల గ్రామాలలోప్రజలకు కల్పించే అవగాహన, ఉచిత మందుల పంపిణీ జరిగే తీరు పరిశీలించడానికి ఆయన ఇక్కడకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొదటి విడత ఆరోగ్య సురక్షలో 250 మంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్యం అందించడం జరిగిందన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వైద్య సలహా మేరకుఫ్యామిలీ ప్లానింగ్ పాటించాలని, కాన్పు కాన్పుకు మూడు సంవత్సరాల వ్యవధి ఉండాలని, లేకపోయినట్లయితే రక్తహీనత రావడం, బరువు తక్కువ బిడ్డలు జన్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ని ఇన్వాల్వ్ చేయడం, ప్రత్యేక వైద్య నిపుణులు, కంటి వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీడీవో ఎం వి రంగారావు, వైద్యులు ఉన్నారు.

మా ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుంది

– ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

పెరవలి, మేజర్ న్యూస్ : ప్రజల కోసం నిరంతరం ప్రభత్వం పనిచేస్తుందనడానికి అర్ధ వార్షిక నగదు బదలీ" కార్యక్రమం ఒక నిదర్శనమని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు . జనవరి 5వ తేదీ శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 117161 నూతన పెన్షన్స్ , 6314 ఆరోగ్య శ్రీ కార్డ్స్ ,102189 రేషన్ కార్డ్స్ , 34623 హౌస్ సైట్స్ విడుదల చేసారు . ఈ క్రమంలో తూర్పు గోదావలి జిల్లాలో 2705 నూతన లబ్ధిదారులను గుర్తించారు వారిని అర్హుల లిస్టులో చేర్చడం జరిగిందని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. ఇలా ప్రతీ ఆరు నెలలకు ఒకసారి సాంకేతిక యిబ్బందులు ఉన్న అప్లికేషన్స్ అన్ని సరి చేసి వారిని కూడా లబ్ది దారులుగా చేయడం అనేది నిజమైన ప్రజా నాయకత్వం అని రవీంద్ర నాథ్ అన్నారు జిల్లా కలెక్టర్ మాధవిలత, పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ తదితరులు పాల్గొన్న సభలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఆకట్టుకున్న గరికపాటి ప్రవచనాలు

అనపర్తి,మేజర్న్యూస్ : మహాభారత పాత్ర విశ్లేషణ గురించి గరికపాటి నరసింహారావు అందించిన ప్రవచనం అందరినీ ఆకట్టుకుంది. ప్రతి ఇంట్లో భార్యాభర్తలిద్దరూ దైవారాధన కలిగి ఉండాలని, భర్త దేవుని గదిలో పూజ చేయాలని, భార్య తులసి కోట వద్ద పూజ నిర్వహించాలని భక్తులకు తెలిపారు.స్థానిక టీడీపీ కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శ్రీ గరికిపాటి నరసింహారావు ప్రవచన కిరీటి, సాగర ఘోష కవి, మహా సహస్రావధాని మహాభారత పాత్ర విశ్లేషణ భీమసేనుడుపై ప్రవచనంలో మనిషి యాంత్రిక పూజలు చేస్తున్నాడు. ఆధ్యాత్మిక మొదటి అడుగు అచంచలమైన భక్తి విశ్వాసం అంటే భగవంతుడు ఉన్నాడని గట్టి నమ్మకం. తర్వాత అడుగు భగవంతుడు ఏ రూపంలోనూ బందీలా ఉండడు అని ఎరుక మూడో అడుగు భగవంతుడు తన అంతరాంగంలోనే అంతర్యామిగా కొలువై ఉన్నాడన్న జ్ఞానం, సినిమా మహాభారతం వేరు పురాణ ఇతిహాసాలు గ్రంధాలు చదువు కొని అవగాహన చేసుకోవాలన్నారు. పద్యాలతో ప్రవచనం గావించారు. ప్రస్తుత నేటి సమాజం పై జరుగుతున్న వాటిని అనవసిస్తూ తనదైనశైలిలోచురకలు వేస్తూ ప్రవచనం సాగించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణరెడ్డి సౌజన్యంతో ఈ ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విష్ణుప్రియ ఎంటర్ప్రైజెస్, రాజరాజేశ్వరి ఏజెన్సీ అనపర్తి వారు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నవరం దేవస్థానం నుండి తీసుకువచ్చిన సత్యనారాయణ మూర్తి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి వెంకట ముకుంద రెడ్డి చైర్మన్ ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్, అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి గౌతమ్ రెడ్డి తమలంపూడి చినఆదిరెడ్డి నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి కొవ్వూరి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

– ఒమ్మి రఘురామ్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి ఆంధ్ర ప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని కాకినాడ జిల్లా జెసి యస్ కో ఆర్డినేటర్, రామచంద్రాపురం అసెంబ్లీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో ఒమ్మి రఘురామ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సురక్ష 2 శిబిరాన్ని జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష 1 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిందని అదే స్ఫూర్తితో సురక్ష 2 కూడా నిర్వహిస్తున్నామని, ఈ సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు, హెల్త్ వర్కర్స్, ఏ యన్ యంలు ఇంటింటికి 2 సార్లు తిరిగి సర్వే నిర్వహించి, వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తిస్తారని, వారి ఈ శిబిరాలకు తీసుకు వచ్చి వైద్యం అందించడంతో పాటు అవసరమైన వారికి మెరుగైన వైద్యం నిమిత్తం స్పెషలిస్ట్ లకు రిఫరెన్స్ చేస్తారని తెలియజేసారు. జగనన్న ఫ్యామిలీ డాక్టర్ విధానం తీసుకువచ్చి ఇంటింటికి వైద్యం అందిస్తున్నారన్నారు. వైద్యం రంగంలో నాడు – నేడు అమలు పరచి హాస్పిటల్స్ అభివృద్ధి పరుస్తున్నారన్నారు. భవిష్యత్తులో జగన్ గారు, తోట నరసింహం గారి గెలుపుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నుకరత్నం, అత్తులూరి శ్రీనివాసు, వైద్యులు డా.శ్రీరామ్, డా.పూజా, ఆరోగ్య సిబ్బంది, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లప్రోలు సీతారామస్వామివారిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే దొరబాబు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గొల్లప్రోలు మెయిన్ రోడ్ ఆనుకుని ఉన్న శ్రీ సీతారామస్వామి వారి చారిత్రాత్మక దేవాలయం అభివృద్ధిలో భాగంగా వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్వామివారి కాపర మండపం నిర్మాణానికి కాకినాడ పార్లమెంటు సభ్యురాలు పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వంగా గీత పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు చేతుల మీదగా ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సీతారామస్వామి వారి ఆలయ పండితులు శ్రీ వైష్ణవులు కాకినాడ ఎంపీ వంగా గీత పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబుకి స్వామివారి గర్భగుడిలో ఇరువురు నేతలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఎంపీ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు అయ్యారావు మిత్ర మండలి సభ్యులు పిఠాపురం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తెడ్ల పూ చిన్నారావు చెక్కపల్లి దివాణం శివాలయం చైర్మన్ మొగలి అప్పన్న బీసీ నాయకుడు అంజూరి రాంబాబు మాజీ జెడ్పిటిసి 10 వ. వార్డు కౌన్సిలర్ మొగలి దొరబాబు 2 వ. వార్డు కౌన్సిలర్ మైనం భవాని ఇలా పలువురు కౌన్సిలర్లు అలాగే పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి బాబ్జి గొల్లప్రోలు వ్యవసాయ సొసైటీ త్రి సభ్య కమిటీ అధ్యక్షుడు జ్యోతుల బీముడు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు నంగినీడి రామకృష్ణ గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్మన్ గండేటి మంగతాయారు 17వ వార్డు కౌన్సిలర్ గండేటి రాము వైస్ చైర్మన్ తెడ్లపు నాగేంద్ర తదితరులు ఎంపీ ఎమ్మెల్యే వెంటా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏలేరు శుద్ధగడ్డ ఆధునీకరణ జనసేన పార్టీతోనే సాధ్యం

– పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగళ్ళ ఉదయ్

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గంలో దశాబ్దాల నుండి ప్రజలను రైతులను వెంటాడుతున్న సమస్యలు పరిష్కారం కావాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి భాగస్వామ్యంతోనే ఏలేరుశుద్ధగడ్డ కొండ కాలువ ఆధునికరణ పనులు జరుగుతాయని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తంగేళ్ల ఉదయ శ్రీనివాసు పేర్కొన్నారు. నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో పరిష్కారానికి నోచుకోని గొల్లప్రోలు నగర పంచాయతీ డంపింగ్ యార్డ్ లోతట్టు ప్రాంతమైన గొల్లప్రోలు మండలం హాయ్ కట్టు భూముల రక్షణ కొరకై మురుక్కాలవ నక్కల కండి ఆధునీకరణ వ్యవసాయ రైతులకు పంట పొలాలకు రోడ్లు పుంత మార్గాలు పురోగతి పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి జలాలను అందజేయడమే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయమని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జన సైనికులు వీర మహిళలు ప్రజలు పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలన్నదే లక్యంగా అడుగులు పడుతున్నాయని అన్నారు నియోజకవర్గ అభివృద్ధికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ శ్రీనివాసు స్పష్టం చేశారు పిఠాపురం నియోజకవర్గం లో యు కొత్తపల్లి పిఠాపురం గొల్లప్రోలు మండలాలలో రైతు ప్రజా సమస్యలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉదయ శ్రీనివాసు ప్రెస్ నోట్ ద్వారా నేటి సూర్య దిన పత్రికకు వివరించారు.

ఈవీఎంలపై విద్యార్థులకు అవగాహన

రంపచోడవరం, మేజర్ న్యూస్ : త్వరలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈవీఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవీఎంలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు పై విద్యార్థులతో నినాదాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎన్.వి.వి.సత్యనారాయణ, సీనియర్ సహాయకులు లక్ష్మణ రావు, ఇందిరా బాయి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు తోట నరసింహం చేతుల మీదుగా పంపిణీ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పెంచిన 3000 రూపాయల పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని కాకినాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.పి.డి.ఓ ఎం వసంత కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జగ్గంపేట వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం హాజరయ్యారు. ప్రభుత్వం పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు నరసింహ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నుండి పెన్షన్ డబ్బులు నేరుగా ఇంటికే అందేలా ఆలోచించిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 65 సంవత్సరాలు నిండిన వారికే పెన్షన్లు ఇచ్చేవారు. పెద ప్రజల కష్ట లు చూసిన జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయాన్నే వాలంటీర్ వచ్చి లబ్ధిదారులకు అందజేసి దేశంలో చాలా రాష్ట్ర లకు ఆదర్శంగా పాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. దేశం లో ఏ రాష్ట్రం లో ఇవ్వని విధంగా 3000 రూపాయలు పెన్షన్ లు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, కులం, మతం, ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చారు అని చూడకుండా అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇస్తున్న దమ్మున్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రాంజీ ,మండల ఎంపీపీ అత్తులూరి నాగబాబు జడ్పిటిసి బొమ్మి బిందు మాధవి రఘురాం, అత్తులూరి సాయిబాబు, తుల్లా రాము, రామకుర్తి జగల్, రామకుర్తి మూర్తి, గఫూర్, సంబంధిత అధికారులు, సర్పంచులు, ఎంపీటీ సీలు, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలోని ఏలేశ్వరం టౌన్ , మండలంలోని రెల్లి వీధిలోని ఒక్క పాత షాపింగ్ కాంప్లెక్స్ నందు బియ్యం అక్రమ నిల్వకు సంబంధించిన విశ్వసనీయ సమాచారంపై తమ బృందం విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి సదరు పాత షాపింగ్ కాంప్లెక్స్ తనిఖీ చేయగా 40 బ్యాగ్లలో సుమారు 2000 కేజీల పిడిఎస్ బియ్యాను గుర్తించటమైనది. సదరు పి.డి.ఎస్(చౌక బియ్యం) మన్యం రవితేజ కృష్ణ వారికి చెందినది అతను పిడిఎస్ బియ్యాన్ని కీలో ఒక్కింటికి రూ. 20 /– లకు పరిసర ప్రాంతాల కార్డుదారుల కొనుగోలు చేసి రూ. 23/– లకు బ్రిక్స్ కార్మికులకు విక్రయిస్తున్నారు. సదరు బియ్యంకు సంబందించి ఎటువంటి బిల్లులు లేనందున సివిల్ సప్లయ్స్ అధికారులు, ఏలేశ్వరం వారు సుమారు రూ 94,000/– లు విలువ గల సుమారు 2000 కేజీల పి.డి.ఎస్(చౌక బియ్యం)ను, ఎలక్ట్రానిక్ తూకం మిషన్ను సీజ్ చేసి 6–ఏ క్రింద కేసు నమోదు చేసి, పిడిఎస్ బియ్యాన్ని అక్రమ నిల్వ ఉంచిన మన్యం రవితేజ కృష్ణ పై క్రిమినల్ కేసు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది. ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ సురేష్ బాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ టి. నాగ వెంకట రాజు, సబ్–ఇన్స్పెక్టర్ జగన్నాధరెడ్డి, ఏలేశ్వరం సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సాయికిరణ్, కానిస్టేబుల్స్ వలీ, వీరబాబు మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

హామీ ఇచ్చారు -మాట నిలబెట్టుకున్నారు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వరరామచంద్రాపురం, మండలపరిధిలోని వడ్డిగూడెం గ్రామపంచాయతీలో కొంతమంది లబ్ధిదారులకు రేషన్ బియ్యం రాలేదని రెండు రోజులక్రితం వడ్డిగూడెం గ్రామంలో ప్రజలు ఆందోళన చేప్పట్టిన విషయం తెల్సిందే!

అనంతరం స్థానిక తహాశీల్దార్ ఎన్ శ్రీధర్, ఆరోజు ఘటన స్థలానికి చేరుకొని రెండు రోజుల్లో మీకు మిగతా బియ్యం సరఫరాచేయిస్తానని హామీ ఇచ్చారు.

ఇచ్చిన మాట ప్రకారం ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి బియ్యం తెప్పించడం జరుగిందని, రేపు యధావిధిగా రెండు నెలలుగా అందనటువంటి లబ్ధిదారులకు బియ్యం సరఫరా చేస్తామని తెలియజేశారు.

పి.తేజోమూర్తికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.తేజోమూర్తి సిద్ధాంత వ్యాసం "ఎక్సర్జీ అనాలిసిస్ & కాంప్రహెన్సివ్ ఇన్వెస్టిగేషన్ ఆన్ ద పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఏన్ ఎకో ఫ్రెండ్లీ వేపర్ కంప్రెషన్ రిఫ్రిజిరేషన్ సిస్టమ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. పి.తేజోమూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ (డిఇ) ప్రొ.బి.బాలకృష్ణ మరియు మైలవరంలోని లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.కె.దిలీప్‌కుమార్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసు నిర్బంధం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు నిర్బంధించారు. రంపచోడవరం కేంద్రంగా మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ రాష్ట్ర కమీటీ పిలుపు మేరకు పెద్ద ఎత్తున చలో విజయవాడ మహా ధర్నాకు గురువారం బయలుదేరారు. ఏజెన్సీ ఏడు మండలాల నుండి రంపచోడవరం సీఐటీయూ జిల్లా కార్యాలయానికి చేరుకుని అక్కడనుండి విజయవాడకు బయలు దేరుతుండగా హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకుని సీఐటీయూ కార్యాలయాన్ని చుట్టిముట్టి కార్మికులను అక్కడే నిర్బంధించారు. అంతకుముందే సీఐటీయూ కార్యాలయం నుండి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడును అదుపులోకి తీసుకుని రంపచోడవరం పోలీస్ స్టేషన్‌లో అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అంగన్వాడీ జిల్లా నాయకురాలు కె.రామలక్ష్మి అక్కడికి చేరుకుని మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సుమారు మూడు గంటల పాటు గురువారం అర్ధరాత్రి పన్నెండు గంటల వరకు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. సీఐటీయూ నాయకులు కె.శాంతిరాజుని సాయంత్రం 6:30 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లోనే నిర్బంధించారు. ఆగ్రహించిన కార్మికులు ఐటీడీఏ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చెయ్యాలని, ఈ ప్రభుత్వం మెడలు వంచాలని అంగన్వాడీ నాయకురాలు కె.రామలక్ష్మి పిలుపునిచ్చారు.

అయితే మధ్యాహ్నం భోజన కార్మికుల వినతిపత్రాన్ని ఇవ్వడానికి పోలీసులు నిరాకరించడంతో అంగన్వాడీలు మద్దతుతో ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారికి మధ్యాహ్న భోజన

కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యాలని వినతిపత్రాన్ని అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళనకు మద్దతుగా అంగన్వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు రోడ్డు మీద బైఠాయించి గంట పాటు రాస్తా రోకో చేశారు.

ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన బాట పడితే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో సమస్యలు పట్టనట్లుగా కార్మికులను అక్రమ నిర్బంధాలకు పాల్పడుతుందన్నారు. రంపచోడవరంలో మధ్యాహ్న భోజన కార్మికులు కనీసం వినతిపత్రాన్ని ఇవ్వడానికి సైతం అనుమతించకుండా నిర్బంధాన్ని ప్రయోగించడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు తగదని, నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాలను ఆపలేరని, ఎంత నిర్బంధం

ప్రయోగిస్తే కార్మికులు అంత పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతారని, మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఇది అర్ధం కాకపోతే మళ్ళీ పుట్టగతులు ఉండవని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతుగా నిలిచిన అంగన్వాడీ కార్మికులకు ధన్యవాదాలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.మంగ, కలుముల లక్ష్మి, కె.బుల్లమ్మ, సిహెచ్.నవభారతి, సిహెచ్.సూర్యకాంతం, కె.అర్జమ్మ, మధ్యాహ్నంమ భోజన కార్మికుల యూనియన్ నాయకులు ఎమ్.రామలక్ష్మి, టి.కుమారి, ఎస్.పద్మ, ఎమ్.బాపనమ్మ, అమ్మాజీ పాల్గొన్నారు.

అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో నరుకుల సాయిశ్రీ ప్రియకు సత్కారం

పెరవలి, మేజర్ న్యూస్ : ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల సం యుక్త ఆధ్వర్యంలో....తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణంలో జరుగుచున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2024 తొలిరోజు జనవరి 5వ తేదీ శుక్రవారం ఖండవల్లి శ్రీ నృత్యప్రియ డాన్స్ అకాడమీ నరుకుల సాయిశ్రీప్రియ శిష్యబృంధం ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు విచ్చేసిన ప్రముఖులను తెలుగు భాషా ప్రేమికులను ఎంతగానో అలరించాయి. తెలుగు భాష గొప్పదనంతో పాటు గోపికా నృత్యానికి వీక్షకుల నుండి విశేషమైన అభినంధనలు లభించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సిలికానాంధ్ర పౌండర్ మరియు చైర్మన్ కూచిబొట్ల ఆనంద్ చేతుల మీదుగా ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల పాఠశాల కరస్పాండెంట్ సర్వోదయా విద్యాసంస్థ ప్రిన్సిపల్ సైపురెడ్డి గంగాధరరావు ని,నృత్యగురువులను, కళాకారులను సన్మానించి వారికి ప్రశంసా జ్ఞాపికలను అందజేయడం జరిగినది.

టీడీపీ పార్టీలోకి 500 కుటుంబాలు చేరిక

- టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం
- వంతల రాజేశ్వరి

ఎటపాక, మేజర్ న్యూస్ : టీడీపీ పార్టీ తోనే ముంపు మండలాల అభివృద్ధి సాధ్యమని,సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేయగల నాయకుడు చంద్రబాబు మాత్రమే అని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి వంతల రాజేశ్వరి అన్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోనీ లక్ష్మి పురం గ్రామ పంచాయతీ పరిధిలో గల బసవగు,బూరుగు వాయి, లింగలపల్లి,లక్ష్మి పురం గ్రామాల్లో శుక్రవారం టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆ గ్రామాల నుంచి సుమారు 550కుటుంబాలు వైసీపీ పార్టీ నుంచి టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు,క్లస్టర్ ఇంచార్జి మచినేని రాజేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఇంచార్జి వంతల రాజేశ్వరి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు.వారికీ వంతల రాజేశ్వరి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపు మండలలా అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యమని, వైసీపీ పాలనాలొ ఎటువంటి అభివృద్ధి కనిపించలేదని ఆమె అన్నారు. గోదావరి వరదలకు ఈ నాలుగు మండలాలు ముంపుకి గురైతే కనీసం పట్టించు కున్న దిక్కు లేదని, వైసిపి కార్యకర్తలు మాత్రమే నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపు కున్నారని ఆమె అన్నారు.ఒక్క ఛాన్స్ అని అడగ గానే ఓట్లు వైసీపీ కి వేస్తె నట్టేట ముంచాడని, టీడీపీ మాత్రమే అధికారం లో లేకపోయినా ప్రజల వెంటే వుంది అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

ప్రజలు ఇకనైనా గుర్తించి, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని,వైసీపీకి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు,చోడవరం ఎంపీటీసీ కృష్ణకుమారి, మండల కార్యదర్శి అప్పల స్వామి(శ్రీను),మాజీ జెడ్పిటిసి గొడటి రవికుమార్,దొండముడి రాంబాబు, ఏలూరు వెంకన్న, ఏపూరి వెంకన్న, మువ్వా రాము,అనుగోజ్ మురళి మరియు ఐదు గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మునిగిపోయే నావ వైసిపి

- స్థానిక ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ఓటమి ఖాయం -నల్లమిల్లి

అనపర్తి, మేజర్ న్యూస్ : వైకాపా మునిగిపోతున్న నావ అని, ఆ నావ లో ప్రయాణం చేస్తే తాము కూడా మునుగుతామని అనేకమంది వైసిపి నాయకులు దాని నుంచి ఏ విధంగా బయటపడాలి అని ప్రయత్నం చేస్తూ వేరే వేరే దారులు వెతుకుంటున్నారని, జగన్మోహన్ రెడ్డి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామవరం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు మా కుటుంబంలో చిచ్చు పెడుతున్నారని, కుటుంబాలను విడదీస్తూన్నారని జగన్ మాట్లాడటం జరుగుతుందని, వాడుకోవడం వదిలేయడం యూజ్ అండ్ త్రో చేసే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, తల్లిని, చెల్లిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని వాళ్ళను నిర్దాక్షిణ్య%శీ%గా వదిలేసారని అన్నారు. సాక్షాత్తు తల్లి పార్టీ గౌరవ అధ్యక్షురాలుగా ఉంటే ఆవిడను తొలగించిన సంగతి ప్రజానీకం అందరికి తెలుసని, ఎన్నికల ముందు రాజశేఖర్ రెడ్డి గారి బొమ్మ ను వాడుకుని ముఖ్యమంత్రిగా గెలిచిన తరువాతరాజశేఖర్ రెడ్డి బొమ్మ కనుమరుగైపోయే పరిస్థితి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఉద్యోగస్తులను కానీ, టీచర్స్ ని కానీ, అంగన్వాడీ వ్యవస్థలను కానీ, రైతులను, కులం కానీ, మతం కానీ అన్ని విషయాలను వాడుకొని వీళ్ళందరిని మభ్య పెట్టడం జరిగిందని అన్నారు. మీ కుటుంబంలో మీరు పెట్టుకున్న చిచ్చే ఈవేళ కార్చిచులా మారి మీ కుటుంబాన్ని, మీ పార్టీ ని దహించి వేస్తుందని అది గ్రహించుకోమని జగన్మోహన్ రెడ్డికి చెబుతా ఉన్నా అన్నారు. అనపర్తి నియోజకవర్గంలో కూడా యూజ్ అండ్ త్రో పాలసీకి ఇక్కడ టెక్నికల్ గా ఎన్నికైన ఎమ్మెల్యే, పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యే. అంటే షాడో ఎమ్మెల్యే నామమాత్రపు ఎమ్మెల్యే ఇద్దరు ఉన్నారని ఆ ఇద్దరిది అదే పరిస్థితి వాడుకోవడం వదిలేయడం కుటుంబ సభ్యులను అంతే చేశారని, పార్టీ కార్యకర్తలను అంతే చేశారని, ఏ మండలంలో చూసినా అదే పరిస్థితి నెలకొందన్నారు. దానికి ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి ఓటమి ఖాయమని రామకృష్ణారెడ్డి అన్నారు. వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చే నాయకులను చేరనివ్వకుండా ప్రయత్నం చేయడం జరుగుతుందని, ఈ ప్రయత్నాలు ఎంతో కాలం సాగదని అన్నారు. అనపర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడానికి సిద్ధపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, అనపర్తి లో తెలుగుదేశం గెలవడం ఖాయమని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒకటే చెబుతా ఉన్న మీరు చేసిన పాపమే మిమ్మల్ని దహించి వేస్తుందని అందువల్ల ఎదుటి వారిపై శాపనార్థాలు పెట్టడం, ఏడుపులు పెడబొబ్బలు పెట్టడం సరికాదని అది మంచి పద్ధతి కాదని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సత్య, తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బాసి,కర్రి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెత్తను రోడ్లపై వేయొద్దు

- వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించండి
- కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం
- కార్మికుల సమ్మె నేపథ్యంలో తనిఖీలు

కాకినాడ, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను దృష్టిలో ఉంచుకొని చెత్తను రోడ్లపైన, డ్రైనేజీలలోను వేయకుండా ప్రజలు, వ్యాపారులు తమ వంతు సహకారం అందించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు కోరారు. శుక్రవారం ఆయన కాకినాడ మెయిన్ రోడ్, పెద్ద మార్కెట్, జ్యోతుల మార్కెట్, లక్ష్మీనారాయణ కంపెనీ ప్రాంతాలలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ తో కలిసి పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్నిచోట్ల వ్యాపారులు చెత్తను రోడ్లపై వేయడానికి గుర్తించారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ... శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, వ్యాపారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఎక్కడైనా చెత్తను రోడ్లపై వేస్తే సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని ఆదేశించారు. సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని, అయితే ప్రజల నుంచి కూడా తగిన తోడ్పాటు అవసరమన్నారు. ముఖ్యంగా గృహిణులు చెత్తను ఇళ్లకు వచ్చే హూపర్ టిప్పర్ వాహనాలకు మాత్రమే అందజేయాలని సూచించారు. ప్రజల సహకారం లేకపోతే పారిశుధ్యం క్షీణించి అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో పాటు సీజనల్ వ్యాధులకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటరీ సెక్రటరీలు, ఇన్స్పెక్టర్లకు పలు సూచనలు ఇచ్చారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ వి.రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎవరూ కన్ఫ్యూజ్ కావద్దు

- పోలవరం సర్వేలన్నీ సక్రమంగానే జరుగుతాయి
- తెల్ల పేపర్ల పై సంతకాలు ఎవరూ తీసుకోరు -నిర్వాసితుడి సమ్మతి పైనే ...
- 100% నిర్వాసితుడికి న్యాయం చేస్తాం -తహాశీల్దార్ ఎన్.శ్రీధర్...

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు,ఏలాంటి ఇబ్బంది లేకుండా!ఇంటి వ్యాల్యూ కట్టిన తర్వాతే అవార్డ్ ఎంక్వైరీ పేపర్ల పై నిర్వాసితుడి సంతకాలు తీసుకుంటామని వరరామచంద్రాపురం,తహసీల్దార్ ఎన్ శ్రీధర్ స్పష్టంచేశారు. శుక్రవారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గందరగోళ అంశంపై స్పందించిన వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, జె.సి.ఎస్.కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, ఎస్.టి.ఎస్.సి.కమీషన్ డివిజన్ నాయకులు చిక్కాల బాలకృష్ణ(బాలు),తహసీల్దార్ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కొన్ని డిమాండ్లను తహాశీల్దార్ ముందుంచారు.(1)ఇంటి విలువ ఎంత వచ్చింది గ్రామ సచివాలయంలో జాబితాను(బోర్డుపై) పెట్టాలని సూచించారు.(2)ఇంటి వ్యాల్యూ(విలువ) తక్కువ వేసిన వారి ఇల్లను మళ్లీ రీ వ్యాల్యూషన్ చేసి జాబితా విడుదల చేయాలి. (3)ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తోఇంటి వ్యాల్యూషన్ నిష్పక్షపాతంగా చేయించాలి.(4) ఇంటి సర్వేకు వచ్చిన అధికారులు వ్యాల్యూషన్ కొలతలు,పొడవు,వెడల్పు,ఇంటీరియల్ డెకరేషన్,గదులు,స్టైల్స్,ఫ్లోరింగ్, అనే అంశాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని వారు తహాశీల్దార్ శ్రీధర్ ని కోరారు.ఇంటీరియల్ వ్యాల్యూషన్తో సత్వరమే ప్యాకేజీ,ఇప్పించాలని కోరారు.ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఎవరూ అపోహలు నమ్మొద్దని అందరకీ న్యాయం జరుగుతుందని వరరామచంద్రాపురం తహాశీల్దార్ ఎన్ శ్రీధర్ హామీ ఇచ్చారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ముత్యాల మురళీ (సొసైటీ చైర్మన్)నాయకులు ముత్యాల గౌతమ్, పాల్గొన్నారు.

46వ డివిజన్‌లో జనసేన 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ' యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్రా కార్యక్రమం అగ్రహారం సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం 46 డివిజన్ మహాత్మా వీధి ప్రాంతంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తప్పులు జరగడం మానవసహజం అనీ, కానీ జరిగినది తప్పు అని నలుగురూ చెప్పాకా కూడా మూర్ఖంగా సరిదిద్దుకోని ప్యూడల్ మనస్తత్వం ఈ జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు. నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు అన్న చందాన ఇప్పటికీ ఇసుక సరఫరా విధానం వేరే రాష్ట్రం నుండీ నిర్వహిస్తూ తనసొంత మనుషులకు కట్టబెట్టి అక్రమంగా సంపాదించాలని తప్ప కునారిల్లుతోన్న భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టే ఆలోచన ఈ ముఖ్యమంత్రికి రాకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టమన్నారు. పైపెచ్చు ఇదివరకు ప్రభుత్వం పేదలకు ఉచిత ఇసుక ఇవ్వడం తప్పు అన్నట్టు చంద్రబాబు నాయుడిపై కేసు పెట్టడం తన నిరంకుశ మనస్తత్వానికి పరాకాష్టగా ప్రజలు భావిస్తున్నారనీ, త్వరలో ఈ వై.సి.పి. ప్రభుత్వానికి పరాభవం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రహారపు సతీష్, భగవాన్, కుమార్, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గోవిందగిరి దివ్య క్షేత్రంలో శ్రీవారికి అభిషేక సేవలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి గోవిందగిరి దివ్య క్షేత్రంలో శ్రీవారికి అభిషేక సేవలు శుక్రవారం వేదపండితులు సాయిరాంశర్మ ఘనపాటి వేదపరాయణం చేయగా ఆలయ అర్చక స్వామి మణికంఠశర్మ అభిషేకం చేసారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు నారాయణరాజు, శివరామ్, పవన్, ఆలయ సిబ్బంది, రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీర్ భాంజ్ డియో, భక్తులు పాల్గొన్నారని రంపచోడవరం ధర్మ ప్రచార సేవా భక్త మండలి కోఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు.

సమన్వయంతో పనిచేసి పోటీలు సక్రమంగా నిర్వహించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలో జరుగు నేషనల్ టెన్నిస్ అండర్ 19 బాయ్స్ ఆటల పోటీలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సక్రమంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు కాకినాడ డీఎస్ ఏ గ్రౌండ్స్ లో నిర్వహించే 67 వ నేషనల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ 2023 -24 పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు 29 రాష్ట్రాల నుండి 44 టీంలు పాల్గొంటాయని, ప్లేయర్లు, కొచ్‌లు, మేనేజర్స్ అందరూ 308 మంది హాజరు కానున్నారని తెలిపారు. వీరందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, వసతి, బ్రేక్ ఫాస్ట్, లంచ్ డిన్నర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆటగాళ్లకు రవాణా నిమిత్తం బస్సులు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. జిల్లా క్రీడా మైదానాన్ని సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆటల దగ్గర ఒక అంబులెన్స్, ఒక డాక్టర్ను, ఇద్దరు నర్సులను, మందులను సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. వీటన్నిటిని నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పచెప్పాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఈవో జి.నాగమణి, జిల్లా పరిషత్ ఏవో సి.హెచ్.నాయుడు, డీఐఓ డా. రత్నకుమార్, జేఎన్టియూ ప్రొఫెసర్ జీవీఆర్ మూర్తి, ఆర్టీసీ నుండి ఎం.వి.వి.మనోహర్, డీఎస్డీఓ బి.శ్రీనివాసులు, డీపీఆర్ఓ డి.నాగార్జున, ఆర్టీవో పీ.వీ.సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు స్టడి మెటిరియల్ పంపిణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడి మెటిరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర శర్మ, చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ పెద్దాపురం పట్టణం, మండలంలో తెలుగు మీడియం 604 మంది, ఇంగ్లీషు మీడియంలో 487 మంది 10 తరగతి విద్యార్థులకు ఈ స్టడి మెటిరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

అలాగే 1064 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను 100శాతం పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా అందించడం జరిగిందని తెలిపారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- ఎంఈవో లజపతిరాయ్

కడియం, మేజర్ న్యూస్ : ప్రథమ మహిళా ఉపాధ్యాయినిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని మండల విద్యాశాఖాధికారి వి.లజపతిరాయ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సావిత్రాబాయి పూలే జయంతోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. సమాజంలో మూఢాచారాల మధ్య మహిళాభ్యుదయం కోసం, వారికి చదువు చెప్పడం కోసం, ఎన్నో అవమానాలను సహించి విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు విద్యార్థులకు అందిస్తున్న యాతం నాగమణిని సత్కరించారు. అంతకుముందు ఎంఈవో అంగన్‌వాడీ సెంటర్‌ను, విఆర్‌వో లక్ష్మితో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ కె.జయరాజు, ఉపాధ్యాయులు సతీష్‌బాబు, పావని పాల్గొన్నారు.

అర్హులైన వారికే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారా?

- మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ ఫలాలు అనేకమంది పేదలకు అర్హులు కారని రద్దు చేసారని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు శుక్రవారం విమర్శించారు. 2024 మార్చి, ఏప్రిల్ మాసాల్లో సాధారణ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో పేద ప్రజల కడుపు మంట ఇప్పుడు జ్ఞాపకం వచ్చిందని, "చేజారిన ఫలాలు చేతికి" అని ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో అన్యాయంగా రద్దు చేసిన పథకాలు లబ్ధిదారులకు 4 సంవత్సరాల 8 నెలలకు కలిపి ఇస్తారా లేక జనవరి 2024 నుండే ఇస్తారా అని ఆయన ఎద్దేవా చేశారు. వృద్ధులకు రూ.3,000లు పింఛన్ గాని, రేషన్ కార్డులో తొలగించిన బియ్యంగాని, అమ్మ ఒడిలో ఇద్దరు పిల్లలు చదువుకుంటే ఇస్తామని ఒకరికే ఇచ్చారని ఆయన విమర్శించారు. రైతు భరోసా రూ.13,500 లు ఇస్తామని, రూ.7,500లు ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.6,000లు ఇచ్చిందని, కేంద్రం ఇచ్చిన దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.6,000లు ఇస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కుంటిసాకులతో సంక్షేమ ఫలాలు పేదలకు ఇవ్వకుండా మొసలి కన్నీరు కారుస్తూ సంక్షేమ పథకాలు అందకపోతే అటువంటివారిని గుర్తించి వారికి మరో అవకాశం ఇస్తున్నామని ఇది కొత్త ఒరవడి అంటూ డప్పు కొట్టుకొంటున్నారని శీతంశెట్టి వెంకటేశ్వరరావు విమర్శించారు. సరికొత్త అడుగులు అంటూ ప్రచారం చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ఏనాటి నుంచి రద్దు చేశారో ఆనాటి నుంచి ఇప్పటి వరకు ఇవ్వాలని వైస్సార్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారు.

లబ్ధిదారులకు సకాలంలో రేషన్ అందించాలి

- సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ గ్రామాల్లో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులు ఆయా గ్రామాలలో వాహనాల ద్వారా సరఫరా చేయాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవీపట్నం మండలం పరిధిలోని గ్రామాల్లో సబ్ కలెక్టర్ పర్యటించడం జరిగింది. ముందుగా ఇందుకూరు, ఇందుకూరుపేట గ్రామాలలోని రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ సరఫరా, ఎంపీయుపి స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం ఏవిధంగా నిర్వహిస్తున్నది సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరఫరా చేసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయం పరిశీలించి ఎంతమంది సిబ్బంది ఉన్నది, రెవెన్యూశాఖ ద్వారా ఏ సేవలు ప్రజలకు చేస్తున్నారో ఆయన ఆరా తీశారు. అదేవిధంగా ఇందుకూరుపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించి ప్రజలకు ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు, ఏ మందులు ఉన్నాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్కువగా ఏ వ్యాధిగ్రస్తులు వస్తున్నది ఆయన ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు సరఫరా చేయాలన్నారు. ఇందుకూరుపేటలోని ఎంపీయూపీ స్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏవిధంగా అమలు చేస్తున్నారో తెలుసుకొని, మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్‌లను సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఒక్కొక్క పోలింగ్ బూత్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్నది, అదేవిధంగా బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచనలు చేసారు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన బూతులలో మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొన్ని ఆర్ & ఆర్ కాలనీలను పరిశీలించి, ముంపు బాధితుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తాహసిల్దార్ సత్యనారాయణ, సిడిపిఓ సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి ఉన్నారు.

నూజివీడు ఐటిఐ తొలి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నూజివీడు,మేజర్‌న్యూస్ : స్థానిక లయన్ బండి శోభనాచలం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణకేంద్రం (ఐటిఐ) మొదటి బ్యాచ్ 1977-1979 విద్యార్థుల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. ఇక్కడ శిక్షణ పొంది వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు నిర్వహించిన నాటి విద్యార్థులు 45 సంవత్సరాల తర్వాత నేడు కలిశారు. ఆ నాటి తీపి గుర్తులు మననం చేసుకున్నారు. మండలంలోని సుంకొల్లు గ్రామంలో ఉన్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య విశ్రాంతి భవన ప్రాంగణంలో వీరి ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది ముఖ్యఅతిథిగా ఐటిఐ వ్యవస్థాపకులు బండి శోభానాచలం కుమారుడు బండి పాండురంగారావు పాల్గొన్నారు, హాజరైన నాటి ఆత్మీయ మిత్రులకు చిన్నం రామకోటయ్య శుభాకాంక్షలు తెలిపారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూజివీడు పురపాలక సంఘం కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళి కృష్ణ కుమార్ మాట్లాడుతూ నూజివీడులోవిద్యాదాతలయినశ్రీమేకా రంగయ్య అప్పారావు వంశస్తులకు, శ్రీ బండి శోభనాచలం కు మనమంతా ఋణ పడివుంటామన్నారు.హాజరై వారు తమ తమ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఇప్పుడు శిక్షన ఇస్తున్న యినస్ట్రక్టర్స్, విద్యార్థులతో తమ అనుభవాలు పంచుకొన్నారు, విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికకోసం ప్రోత్సహకరమైన విషయాలు తెలియచేసారు. ఇంత చక్కటి కలయిక కోసం ఏర్పాట్లు చేసిన రామిశెట్టి మురళి, ప్రభాత్ కుమార్, వక్కలగడ్డ విజయకుమార్, చక్రధరరావు లకు హాజరైన పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఓటరు నమోదులో జాప్యంపై ప్రశ్నించిన ముత్తా శశిధర్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నేత్రుత్వంలో 39వ డివిజన్ నాయకులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 39వ డివిజన్లోని సచివాలయానికి వెళ్ళి ఓటరు నమోదులో జరుగుతున్న జాప్యాన్ని ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడంలో ఈ వై.ఎస్.ఆర్. ప్రభుత్వం ఎంత దిగజారుతుందో తెలుస్తోందన్నారు. దీప్తి అనే ఆమె తమ పార్టీ వీరమహిళ అనీ ఈవిడ అనేక ప్రాంతాల్లో తిరుగుతు ప్రజా చైతన్యానికి తనవంతు కృషి చేస్తుంటారనీ అలాంటిది ఈవిడ ఓటునే తొలగించారనీ, తాను, ఆకుల శ్రీనివాస్ తదితరులందరం ఇదే డివిజనులో నివసిస్తున్నామనీ ఈ డివిజనులో సుమారు 54 ఓట్లను తొలగించివేసారని, అనుమతించిన కాలపరిమితిలోనే వాటిని ఆన్‌లైనులో అప్‌లోడు చేయడం జరిగిందనీ, సచివాలయంలో అడిగితే మీ డివిజనులో ఐదుగురు బి.ఎల్.ఓ లు ఉన్నారు, వారికి వీటిని ఇచ్చామని చెపుతూ ఎవరికిచ్చరో చెప్పకుండా తిప్పుతున్నారనీ కారణం 1500 ఓటర్లు దాటితే వేరే పోలింగ్ బూత్‌కి మార్చామనే కారణం చెపుతూ తిప్పుతున్నారు, దీనివలన దీప్తి అనే ఈమె ఓటుకే ఎసరు వచ్చిందన్నారు. ఇందాకటినుండీ తాము ప్రయత్నిస్తుంటే ఆన్‌లైను పోర్టల్ పనిచేయట్లేదు, 12 వ తారీకు వరకు పరిమితి పెంచిన విధానం, 31 వ తేదీతో ఆగిపోయింది, బి.ఏ.ఓల మొబైల్ ఫోన్లు పనిచేయట్లేదు మాన్యువల్‌గా చేసుకోమంటున్నారన్నారు. ప్రభుత్వం 12వ తారీఖు వరకు కరక్షన్లకు గడువు ఇచ్చినా వీళ్ళు ఈవేళే ఆఖరు అని, కారణం 7 రోజులు గ్రేస్ పీరియడ్ ఉంటాదని, ఈవేళ సాయంత్రం దాటితే ఆ గ్రేస్పీరియడ్ కూడా రాదు అని చెప్పి హడావుడిగా వీళ్ళందరూ చేస్తున్న విన్యాసం చూస్తుంటే బాధవేస్తోందన్నారు. జనసేన పార్టీ అని చెప్పి వీరమహిళ ఓటుని తొలగించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాత్ర ఎంత, చంద్రశేఖర్ రెడ్డి పాత్ర ఎంత, వీళ్ళు ప్రభావితం చేసిన అధికారుల పాత్ర ఎంత అని ప్రశ్నించారు.ఇలా కాకినాడలోని వీరమహిళలవీ, జనసైనికులవీ చాలా పెద్దమొత్తంలో ఓట్లు, తీసేస్తున్నారని ఆరోపించారు. సరిదిద్దకపోతే తాము తీవ్రంగా పరిగణిస్తామనీ, పదవులు శాశ్వతం కాదనీ, అధికారులకి మీరు ఉద్యోగస్తులు అనీ మా మొబైల్ ఫోనులు పనిచేయట్లేదు, ఈవేళతో అయిపొయిందని చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోండని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆకుల శ్రీనివాస్, వాసిరెడ్డి సత్యకుమార్, కోటేశ్వరరావు, మోహన్, బ్రహ్మాజీ, బండి సుజాత, సభ్య దీప్తి, ఉమా, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థి మృతి

కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలం నర్సంపేట ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థిని మ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థిని మడకం సంధ్య 7వ తరగతి మృతి చెందింది. మృతికి కారణం వార్డెన్, హెచ్. ఎం నిర్లక్ష్యం అని తల్లి ఆరోపించింది.బాలికకు తండ్రి కూడా లేదని తల్లి వాపోయింది.బాలికకు జఆరోగ్యం బాగా లేదని తమతో పంపమని అడిగినా పంపలేదని అన్నారు. పరిస్థితి చేజారిపోయిన తర్వాత పంపారని దని తో బాలిక మృతి చెందిందని కన్నీరు మున్నీరు అయింది. మృత దేహం తో రోడ్డుపై బైటయించి 3గంటల పాటు రాస్తా రోకో చేసారు. వీరికి సంఘీభావం గా వివిధ పార్టీల నాయకులు, ఆదివాసీ, గిరిజన సంఘాలు వారికి మద్దతుగా నిలిచాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నినాదాలు చేసారు. బాలిక కుటుంబానికి 10లక్షలు ఎక్స్‌గ్రాసియా ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం. ఇవ్వాలని డిమాండ్ చేసారు.స్పష్టమైన హామీ ఇవ్వక పోవడంతో రోడ్డు మీద బైటయించారు.మూడు గంటల అనంతరం ఎక్స్‌గ్రాసియా, ఉద్యోగం గురించి పై అధికారుల తెలియజేసి న్యాయం జరిగే విధంగా గా చర్యలు తీసుకుంటాం అనడంతో వారు మృత దేహాన్ని తీసి రాస్తా రోకో విరమించారు.

-ఏమైంది ఈ ఆశ్రమ పాఠశాలలకు..?.... రాష్ట్రం లో ఆశ్రమం పాఠశాలల పరిస్థితి చాలా దారుణంగా ఉందని సీపీఎం నాయకులు కొమరం పెంటయ్య అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో కోట్లు ప్రభుత్వం పంచుతోందని, ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఎక్కడ చుసిన అపరిశుభ్రం తాండవిస్తుందని అన్నారు.నాసిరకం భోజనం, అరకొర మౌలిక సదుపాయాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఆశ్రమ పాఠశాలల్లో మరణాలు పెరిగాయని, మూడు రోజుల క్రితం ఏడుగురాళ్ల పల్లి మండలంఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యి 34 మంది అస్వస్థత గురయ్యారని గుర్తు చేశారు. అ? దీనికి కారణం కేవలం అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే జరుగుతుందని, ఒకసారి జరిగినపుడు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తే ఈ రోజు ఒక నిండు ప్రాణాన్ని కోల్పోయేవారం కాదని ఆవేదన వ్యక్తం చేసారు. ఒకప్పుడు ఆశ్రమ పాఠశాలలు అంటే సొంత ఇంటికి మారు పేరుగా ఉండేవని ఇప్పుడు అది లోపించిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరుగున్న వాటిని అధిరోహించాడని ప్రణాళికలు అధికారులు రూపొందించాలని అన్నారు.ఇకనైనా అధికారులు మేల్కొని ఆశ్రమ పాఠశాలల పై మరియు అని విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తే మంచిదని పలువురు ఆలోచన వ్యక్తం చేసారు.

ఈ నెల 12 నాటికి మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై అందిన దరఖాస్తుల పరిష్కారం

- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డా.కృతికా శుక్లా

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా గత అక్టోబర్ 27న ముద్రించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అందిన దరఖాస్తులను ఈ నెల 12 నాటికి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డా.కృతికా శుక్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ఆర్-2024 రూపకల్పనలో భాగంగా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యకలాపాలను, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించి, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు ప్రకారం గత అక్టోబర్ 27న ముద్రించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అందిన దరఖాస్తులను ఈ నెల 12 నాటికి పరిష్కరించి, 22న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఫారం 6, 7, 8 లను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని, ఈవీఎం ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు (వైసీపీ), పెద్దిరెడ్డి రవికిరణ్(భాజపా), గదుల సాయిబాబా (టీడీపీ), సబ్బారపు అప్పారావు (బీఎస్పీ) వీ.చంద్రావు (సీపీఎం), కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ ఎం.జగన్నాథం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులను దోచుకోవడానికే ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం-2023 - కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజల ఆస్తులను దోచుకోవడానికి వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం - 2023 తీసుకువచ్చిందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం-2023 రద్దు చేయాలని కోరుతూ కాకినాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో వనమాడి కొండబాబు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బడా బాబులకు లబ్ధి చేకూర్చేందుకే వైసిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం-2023 తీసుకువచ్చిందని, ముందస్తు పరిశీలన లేకుండా భూ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి కాబట్టి భూహక్కుల చట్టం తీసుకువచ్చామని ప్రభుత్వం చెబుతుందని, ఈ చట్టం ప్రకారం ల్యాండ్ అథారిటీ పేరుతో అధికారిక వ్యవస్థను ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ అధికారి టిఆర్‌వో ను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెబుతుందని, దీని వలన ప్రజల అమూల్యమైన ఆస్తులను టిఆర్‌వో చేతుల్లో పెట్టడం సమంజసం కాదని, టిఆర్‌వో అనుమతి పత్రం పొందకుండా ఎలాంటి స్థిరాస్తి వ్యవహారాలు జరపకూడదన్న నిబంధన పెను ప్రమాదంగా మారుతుందని, రాజకీయ ఒత్తిడిలకు లొంగి టిఆర్‌వోలు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసే అవకాశం ఉందని, టిఆర్‌వో అనుమతి పత్రం కొరకు భూ యజమానులు నుండి టిఆర్‌వో లు మధ్య అనేక ఆర్థిక లావాదేవీలు జరిగి అవినీతికి అవకాశం ఏర్పడుతుందని, న్యాయ నిపుణులను కాదని ప్రభుత్వ పరంగా ఎంపిక చేయబడ్డ అధికారి వలన న్యాయం జరుగుతుందనేది కల అని, భూహక్కుల నూతన చట్టం వలన అనుభవరాహిత్యమైన తీర్పులకు అవకాశం ఎక్కువ ఉంటుందని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజల ఆస్తులను తప్పుడు డాక్యుమెంట్లతో తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి దోచుకుంటున్నారని, వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చే నూతన ఆంధ్రప్రదేశ్ భూ హక్కులు చట్టంతో రాజకీయ నాయకుల పలుకుబడితో టిఆర్‌వో లు తప్పుడు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రభుత్వం తీసుకున్న నూతన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు దండుప్రోలు నాగబాబు, నగర లీగల్ సెల్ అధ్యక్షులు చెక్క శ్రీనివాస్, కోకా కృష్ణారావు, బండి నరేంద్ర, పెంకే శ్రీదేవి, వేమన అశోక్, బి.ఎస్.ఎం.రాజు, కే.ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం 28వ వార్డు కర్రగట్టు సమీపాన సుమారు 50 మందికి పైగా సీనియర్ నాయకులు తోట గోపి ఆధ్వర్యంలో వానపాల సర్వేశ్వరరావు అధ్యక్షతన తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భావజాలం, సిద్ధాంతాలు నచ్చి అక్కడి వార్డు ప్రజలకు జనసేన కండువాలు కప్పి సాదరంగా జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తోట గోపి మాట్లాడుతూ నేను గత పది సంవత్సరాలుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని మొన్న జరిగిన హత్యాపరిణామంలో ఈ వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేయడం అంతలో పవన్ కళ్యాణ్ సంఘీభావం తెలిపి వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పి అక్కడే టిడిపి జనసేన పోత్తుని ఖరారు చేయడం, అలానే రైతులకు 100 మందికి పైగా తన సొంత కష్టార్జితం లక్ష రూపాయలు చొప్పున ఇవ్వడం అలానే మన తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో బొలిశెట్టి శ్రీను కరోనా టైంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రజలకు జనసేన పార్టీ లో ఓడిపోయిన లక్షల రూపాయలతో సేవ కార్యక్రమాలు చేయడం వెనకడుగు వేయకుండా జనసేన లోనే నిలబడటం శ్రీను ధైర్యం గొప్పదని అన్నారు. అలానే మన డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ అవినీతి గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రజలు దగ్గరుండి చూస్తున్నారని ప్రతి ఇంటిదగ్గర ఎమ్మెల్యే అవినీతి చిట్టా ఉందని ఏడ్చోవ చేశారు. జనసేన పార్టీ తరుపున పవన్ కళ్యాణ్ చేస్తున్న మంచి కార్యక్రమాలు నచ్చి తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో వస్తున్న అతిష్ట స్పందన ప్రజల్లో సాధారణ మార్పు తీసుకువస్తుందని రాజకీయాలకు దూరంగా ఉండే ప్రజలు కూడా ఇప్పుడు ఇలా జనసేన పార్టీలో జాయిన్ అయ్యి ప్రజలకు మేము కూడా సేవ చేస్తామని ఈ వార్డు ప్రజలు నాతో అనడం చాలా సంతోషంపరంగా ఉందని అన్నారు. జనసేనలోకి చేరిన వాళ్లందరికీ సాముచిత గుర్తింపు, ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

చెంచు కుటుంబాలతో ముత్తా శశిధర్ 'మాటామంతీ'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ శుక్రవారం ఎన్.టి.ఆర్ బ్రిడ్జ్ వద్ద వార్ఫ్ రోడ్డులో నివసించే చెంచుల కుటుంబాలని కలిసి మాటామంతి జరిపారు.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ వారిని కలిసి తమ నాయకులు పవన్ కళ్యాణ్ నగరంలో నివసిస్తున్న వీరిని కలిసి బాగోగులు, స్తితిగతులని తెలుసుకోవాలిసిందిగా ఆదేశించారని తెలియచేసిన పిదప వారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తమ ఉనికిని గుర్తించిన పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఎన్నికల సందర్భాలలో తప్ప మిగిలిన నాయకులు తమని పట్టించుకోడం లేదని విచారం వ్యక్తం చేసారు. చెంచులమైన తాము ఇక్కడ కులవృత్తితో కుటుంబాలని పోషించుకుంటున్నామనీ, కానీ నేడు యాంత్రికీకరణ వల్ల తమపనులకు గిరాకీ తగ్గి కుటుంబపోషణ కష్టమైందని బాధను వ్యక్తీకరించారు. తాము షెడ్యూలు ట్రైబల్స్ అయినప్పటికీ తమ పిల్లలకు చదువులలో ప్రోత్సాహంగానీ, తమకు సంక్షేమంగానీ దొరకడంలేదన్నారు. ఇక్కడ రోడ్డు విస్తరణ కార్యక్రమంలో ఉన్న ప్రదేశం కూడా పోయి ఇరుకుగా మిగిలిందనీ వాపోయారు. ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈ వై.సి.పి ప్రభుత్వం కులవృత్తులని నిర్లక్ష్యం చేసిందనీ, ఆదరణ, ప్రోత్సాహం ఇవ్వకుండా వదిలివేసిందనీ, మాటల్లో తప్ప వెనుకబడిన వర్గ కులాలకి చేసింది శూన్యమనీ రాబోయే తమ జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల ఉమ్మది ప్రభుత్వంలో వీరికి తగిన స్థలాన్ని, సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. చెంచుల అభివృద్ధికి రక్షణకి తాము వెన్నటి ఉంటామని హామీ ఇచ్చారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెపై మొండిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

ఏలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ నాయకత్వం లోని జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఆరోపించారు. నగరపాలక సంస్థ అధికారులు సమ్మె విచ్ఛిన్నానికి ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయించడానికి ప్రయత్నిస్తున్నదని అది సరి అయింది కాదని ఆయన పేర్కొన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వామనామూర్తి ఏలూరు నగర అధ్యక్షులు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారని సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని ఏలూరు నగర్ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్